వివరాలు 3లో



## నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లు

■ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించాలి ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం । 21 మార్చి 2025 । ■ 13 పేజీలు


# పీపుల్స్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పీపుల్స్ ఎమ్మెల్యే.. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల కోసం ప్రతి క్షణం పరితపించే నాయకుడు..మూడు పదుల వయస్సులోనే చట్ట సభకు ఎన్నికై పేదల బతుకోల్లో వెలుగు చూడాలనే తపన, అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కిరణాలు ప్రసరింపజేయాలానే లక్ష్యం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోనేందుకు నేనున్నానే భరోసా ఇస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేస్తు నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకొంటున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను పీపుల్స్ ఎమ్మెల్యేగా ప్రజలు కొనియాడుతున్నారు. ఆదివాసీ ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వెడ్మ బొజ్జు పటేల్ మొదటి అవకాశంలోనే ఎన్నికై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించారు. ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటి నుంచి ప్రజలతో మమేకమై అభివృద్ధికి బాటలో వేసే పనిలో పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ అభివృద్ధి పనుల్లో వేగం పెంచారు. పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు కార్యక్రమంతో ఉదయం గ్రామాల్లో, మండల కేంద్రాల్లో వీధి వీధి తిరుగుతూ సమస్యలు తెలుసుకొంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు అమలులో ఆయన ముందు వరుసలో ఉన్నారు.

■ ప్రజలతో మమేకమై ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
■ పేద, బడుగు బలహీనవర్గాల బతుకుల్లో తొంగి చూసి ఆదుకునే తత్వం..
■ ఆపదలో ఉన్నవారిని ఆదుకునే 'హస్తం' ■ పేదల బతుకుల్లో వెలుగులు నింపడమే లక్ష్యం
■ పార్టీ క్యాడర్‌ను కంటికి రెప్పల్లా కాపాడుకొనే నాయకుడు
■ మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామకాల్లో అర్హులకు పెద్దపీట
■ సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గ అభివృద్ధికి కొత్త పుంతలు
■ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో వెడ్మ ఫౌండేషన్ స్థాపన







6లో

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలి

■ కాంగ్రెస్ పార్టీతోనే రైతురాజ్యం సాధ్యమవుతుంది
■ రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
■ అట్టహాసంగా ఖానాపూర్ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారం..



నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ నియో జకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా పథకం కింద 4 ఎకరాల వర కు భూమి గల రైతు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయనీ, త్వరలో మిగితా రైతులకు సైతం అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పెద్దపీట వేయాలని సూచించారు.

## నిర్భయంగా మిషన్ భగీరథ నీటిని తాగవచ్చు

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

5లో



## గాలివాన బీభత్సం

■ పలుచోట్ల తడిసిన ధాన్యం..
■ మొక్కజొన్న నీటి పాలు
■ నేలరాలిన మామిడి



## ఆల్ ది బెస్ట్



- నేటి నుంచి పది పరీక్షలు
- ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలి
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, విద్యాధికారులు

10లో

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



■ పరీక్షల సిబ్బందిని అభినందించిన కలెక్టర్లు
■ ఇంటి బాటపట్టిన వసవతి గృహం విద్యార్థులు
■ నేటి నుంచి ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ ప్రారంభం

ఇంటర్ పరీక్షలు ముగిశాయి. గురువారం చివరి పరీక్ష ముగియడంతో విద్యార్థులు పరస్పరం ఆటోగ్రాఫ్‌లు తీసుకున్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఆనందంతో తల్లిదండ్రులతో ఇంటిబాటపట్టారు. దీంతో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం రద్దీగా మారింది. ఈసారి పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సంబంధిత అధికారులు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా పరీక్షల్లో డిబార్ కాకపోవడం గమనార్హం. నేటి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళా శాలలో శుక్రవారం నుంచి మొదటివిడత ఇంటర్ జవాబు పత్రాల వాల్యుయేషన్ నిర్వహించనున్నారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

- 10వ తరగతి పరీక్షలకు పూర్తి స్థాయి ఏర్పాట్లు
- ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- దండేపల్లిలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్







**దండేపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండలం దండేపల్లి, నాగసముద్రం, మాకులపేట గ్రామాలలో పర్యటించడంతో పాటు దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంతో పాటు ఈ నెల 21వ తేదీ నుండి జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నాగసముద్రం, మాకులపేట గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో పంట సాగుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, వ్యవసాయ, విస్తరణాధికారుల నుండి పంట సాగులో మెళకువలు పొందాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, బ్యాంకుల నుండి పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి మళ్ళీ రుణాలను పొందాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఎల్.ఆర్.ఎస్. హెల్ప్ డెస్క్ పనితీరును పరిశీలించారు. లే-అవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో అందిన దరఖాస్తులలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ నెల 31వ తేదీ వరకు చెల్లించినట్లయితే లభించే 25 శాతం రాయితీ మినహాయింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. బకాయి ఉన్న ఆస్తి పన్నును 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడంతో పాటు వేసవి కావడంతో వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఉప తహశిల్దార్ విజయ, మండల వ్యవసాయ అధికారి, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుల సంబరాలు

**జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడంపై బీసీ కులాల ఉద్యమ పోరాట సమితి నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. సందర్భంగా బీసీ ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొడూరి చంద్రయ్య మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా బీసీ సంఘాలు చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు. బీసీ బిల్లును ఆమోదించడంతో సీఎం రేవంత్రెడ్డికి, ఆమోదించిన ప్రతిపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్ర మంలో బీసీ ఉద్యమ పోరాట సమితి జిల్లా నాయకులు కడార్ల నర్సయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, గం గాధరౌడ్, అశోక్, రాగుల శంకర్, మూల భాస్కర్, ఐలవేని రవి, పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీనివాసగౌడ్, నాగెందర్, రమణ, వెంకటేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.



## చుక్కల దుప్పిని కాపాడిన కాలనీవాసులు

**ఖానాపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమురం భీం చౌరస్తా డబుల్ బెడ్ రూమ్ కాలనీలోకి అటవీ ప్రాంతం నుంచి చుక్కల దుప్పి రావడంతో అక్కడ ఉన్న పిల్లలు, పెద్దలు స్వయంగా చూసి ఆనందపడ్డారు. కాలనీలోకి వచ్చిన చుక్కల దుప్పిని చూసి అక్కడ ఉన్న వీధి కుక్కలు తరుముకుంటు రావడంతో కాలనీవాసులు కుక్కల బారి నుండి చుక్కల దుప్పిని కాపాడి అటవీ అధికారులకు సమాచారం అందచేశారు. ఘటన స్థలానికి అటవీ అధికారులు చేరుకొని చుక్కల దుప్పిని అటవీశాఖ వాహనంలో చికిత్స కోసం తీసుకువెళ్లారు.



## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రేవంత్ ని ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం, మంచిర్యాలలోని ఎఫ్ఎసి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలం పోచయ్య ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్ తెలిపారు. గురువారం మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి విశేషమైన కృషి జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి సారధ్యంలో టీజీఆర్ఎస్ఏ కృషి ఫలితంగా ఇప్పటికే పదోన్నతులు, కొత్త డివిజన్లకు, మండలాలకు అదనపు సిబ్బందికి పోస్టుల తో పాటు, క్షేత్రస్థాయిలో పని చేసేందుకు ప్రతి గ్రామానికో అధికారి పోస్టుల మంజూరు చేయించిన విషయం తెలిసిందే అన్నారు. మంచిర్యాలలో ఎఫ్ఎస్ఏ ఫంక్షన్ హాల్లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి రెవెన్యూ ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ... ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే తమ లక్ష్యమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన దుర్గం మధుమితకు రూ. 4లక్షల సీఎంఆర్ఎఫ్ (ఎల్ఓసీ)ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సిఎం సహాయ నిధి పేదలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రోగి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. పేదలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తాత్కాలిక రోడ్డు నిర్మాణం

**దహెగాం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

దహెగాం మండలం గిర్వెల్లి - పికలగుండం గ్రామాల వద్ద ఉన్న ఎర్రవాగులో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ తాత్కాలిక మట్టిరోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాంతంలో దాదాపు 300 ఎకరాల వరకు సాగు చేస్తున్న రైతులకు వాగు తమ రవాణాకు ఇబ్బందిగా ఉండడంతో చర్యలు చేపట్టామన్నారు.



## నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి

- మహిళా శక్తి క్యాంటీన్లను పరిశీలించిన
- నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని మహిళా శక్తి క్యాంటీన్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంటీన్ నిర్వహకులతో మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, అధికారులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించాలన్నారు. భోజనం తయారు చేసే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సూచించారు. అంతకుముందు పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని మహిళా శక్తి క్యాంటీన్ల సందర్శించి, చికిత్స కోసం వచ్చే రోగులకు, రోగుల సహాయకులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి సుభాష్, మహిళా శక్తి క్యాంటిన్ల నిర్వాహకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే

# బ్రాండ్ అంబాసిడర్లు

- స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించాలి
- నిర్మల్ జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టిన ఘనత అధికారులు, మహిళా సంఘాలదే
- కొయ్యబొమ్మలను భావితరాలకు అందించేందుకు పొనికి వనాలు పెంచడం అభినందనీయం..
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాకు మహిళ సమాఖ్య సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లు అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు. అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు నేడు తమ స్వయం కృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని అన్నారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డీఆర్డీఓ విజయలక్ష్మి మహిళా సంఘాలకు అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకు వీటి తయారీకి వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో ఆ వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సంప్రదాయ పంటలు, ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీని కోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారీగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి

# సమాజానికి సేవ చేయాలి

### జిల్లా జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సాధించి సమాజానికి సేవ చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. జైనథ్ ఆదర్శ పాంశాలలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాల మేరకు పట్టుదలతో కృషిచేసి వాటిని సాధించాలని తెలిపారు. పది సంవత్సరాల నిడివి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని, కానీ ఎట్టి పరిస్థితుల్లో మానసికంగా ఒత్తిడికి గురి కావద్దని చెప్పారు. ఉపాధ్యాయులు జట్టు స్ఫూర్తితో పనిచేసి, విషయాలను వివరిస్తూ వారిలో జిజ్ఞాసను నెలకొల్పాలని సూచించారు. జిల్లా విద్యాధికారి ప్రణీత మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో రవీందర్ నాథ్, ఆరోగ్య పాఠశాల జిల్లా సమన్వయకర్త అజయ్, ప్రిన్సిపల్ లుందే రాము, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# విపత్తు సమయంలో సహాయక చర్యల్లో ముందుండాలి





- అగ్ని ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి
- వంద మంది యువకులకు శిక్షణ
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
విపత్తు సంభవించినప్పుడు స్థానికంగా ఉండే యువత, అధికారులు స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అందించే శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ తరపున ఆపదమిత్ర పేరుతో టీటీడీసీలో 17 నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గురువారం సందర్శించారు. శిక్షణకు వస్తున్న గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు యువకులతో మాట్లాడారు. శిక్షణ అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన శిక్షణను అందించాలని సిబ్బందికి సూచించారు. వారం రోజుల పాటు ఆయా శాఖల అధికారులు విపత్తు సమయంలో అనుసరించే విధానాలు, ప్రాణాలు ఎలా కాపాడాలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ రావడానికి సమయం పడుతుందన్నారు. ఆ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా స్థానికంగా ఉండే వారిని ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నామనీ తెలిపారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, సివిల్ సప్లయి, పంచాయతీ కార్యదర్శులు, యువకులు నిత్యం వంద మందికి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో విపత్తులు సంభవించిన సమయంలో వినియోగించాలని సూచించారు. ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేయాలన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమలో డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, వైద్యులు డాక్టర్ హరీష్, యు.స్వామి, సిబ్బంది ప్రభాకర్, స్వామి, మహేందర్ పాల్గొన్నారు.

# సమతా సైనిక్ దళ్ స్థాపన దినోత్సవం

**ముథోల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లో సమతా సైనిక్ దళ్ -మహాడ్ చెరువు సత్యాగ్రహం క్రాంతి దినోత్సవం భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాత్మ జ్యోతిబాపూలే చౌరస్తా నుండి నాగార్జున నగర్ బుద్ధ విహార వరకు సైనికులు కవాతు నిర్వహించారు. అనంతరం గౌతమ బుద్ధుడు -బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు దీప ధూప పూజలు చేశారు. ఈ సందర్భంగా బిఎస్ఐ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సంజయ్ బోధి కస్తూరే మాట్లాడుతూ భారతీయ బౌద్ధ మహాసభ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. గతంలో జిల్లాలో భారతీయ బౌద్ధ మహాసభలో పనిచేసే కార్యకర్తల సంఖ్య చాలా తక్కువగా ఉండేదన్నారు. ప్రస్తుతం మహిళలు పురుషులు వేల సంఖ్యలో ఉండడం బాధ్యుల పనితనానికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యఅధ్యక్షులు ఎస్-ఎస్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ వాగ్మారే, ఉపాసకులు శంకర్, దేవిదాస్, గంగాధర్, నిజామాబాద్ జిల్లా బిఎస్ఐ అధ్యక్షుడు డిఎల్ మాల, జగిత్యాల జిల్లా బిఎస్ఐ అధ్యక్షులు శంకర్, అబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కాగజ్‌నగర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలో రేపటి నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ గురువారం తెలిపారు. మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా.. మొత్తం 1655 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9: 30 నుండి 12: 30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.



## రాజకీయ పార్టీల ప్రతినిధులందరికి

# ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన ఉండాలి



నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం) రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించిన అన్ని నియమాలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని, ఏజెంట్ల బాధ్యతలు, హక్కులను తెలియజేయాలని సూచించారు. ఫారం 6,7,8లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించడం జరిగిందని, ఓటర్లు తమ పేరు, చిరునామా, తదితర వివరాలు సవరించుకుకోవాలనుకుంటే తహసిల్దార్, మున్సిపల్, ఆర్డీఓ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఇవ్వవచ్చునన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నకిలీ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యల్లో రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, బిజెపి, టిడిపి, వైఎస్సార్ సిపి, ఎంఐఎం ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, రమేష్, నరేష్, మజార్, షేక్ హైదర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు

# పునాది టెన్త్ పరీక్షలు

జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం) విద్యార్థుల భవిష్యత్తుకు పునాది టెన్త్ పరీక్షలని జన్నారం మండల తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కలమదుగు గ్రామంలో ఉన్న జెడ్పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో టెన్త్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి ఉపాధ్యాయులు రాజన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవికి చికిత్స

# చేయించిన టైగర్ గ్రూప్



ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం) స్థానిక కే.ఆర్.కే కాలనీలో నిస్సహాయ స్థితిలో ఉన్న ఆవును అటుగా వెళ్తున్న టై గర్ గ్రూప్ సభ్యులు ఆరోగ్యం కుదుట పడేందుకు స హాయం అందించారు. వెట ర్నరీ సిబ్బందికి వివరాలు తెలపడంతో వారు వచ్చి తక్షణ చికిత్స అందించారు. తద్వారా ఒక మూగ జీవాన్ని కాపాడారు. ఈ కార్యక్రమములో టైగర్ గ్రూపు జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపెళ్లి శశికాంత్, మహేందర్, దినేష్, అఖిల్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## గోండ్వాన ఫౌండేషన్..

# సేవలు అభినందనీయం

ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం) ఆదివాసీ ప్రాంతంలో వైద్య, విద్య సామాజిక చైతన్యం కోసం గోండ్వాన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జీ ఆత్రం సుగుణ అన్నారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణంలోని రవిచంద్ర కాలనీ పహండి కుపర్ లింగో మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఫౌండేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించారు.



# పొనకల్ సంతకు వేలంపాట



జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం) పోనకల్ గ్రామపంచాయతీ లో గురువారం దిన, వార సంతలకు వేలం వేయడం జరిగిందని పొనకల్ ఈవో రాహుల్ తెలిపారు. ఈ వేలంలో దిన సంతను బోయిని రాజన్న రూ. 3,95,000లకు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే వార సంత వేలం పాట రానందున తిరిగి వేలం పాట తేదీ 22.03.2025 శనివారం రోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొన్న దలచిన వారు 22న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు గ్రామపంచాయతీలో డిపాజిట్ లు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పసియుల్లా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

ఖానాపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం) వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పట్టణ వాసుల దాహార్తిని తీర్చాలనే మంచి ఉద్దేశంతో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు చలి వేంద్రాన్నీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినుల ఆరోగ్యంపై

# శ్రద్ధ వహించాలి

### నూతన మెనూ అమలు చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, మార్చి 20 (ప్రభాత సమాచారం) ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నూతన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని సూచించారు. వంటశాల, మూత్రశాలలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని, సమయానుసారం పిల్లల ఎత్తు, బరువు పరీక్షించాలని, పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని కోరారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు ఆదేశించారు. అనంతరం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# బీసీ సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



బజార్హత్నూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం) బీసీ సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అసెంబ్లీలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చెసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతు బీసీల కోసం బీసీ అభివృద్ధి ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని దేశంలో ఎక్కడ లేని విధంగా కులగనన చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక ఘట్టమని ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి సీఎం కి మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ జెడ్పీటిసి మల్లెపూల నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజు యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ పో రెడ్డి నారాయణ, శివయ్య, పోషపు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్, పాషా బాయ్, రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల, గాజుల పోతన్న అబూద్, కుర్మే మహేందర్, రమేష్ గొల్ల నాగు రమేష్ జాదవ్ కల్లెం విట్టల్ బత్తిని కిసాన్ తదితరులు పాల్గొన్నారు.




# టెన్త్ విద్యార్థులతో కలెక్టర్ జూమ్ మీటింగ్

- పతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- విద్యార్థులు భయంవీడి ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
- పది ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి బోర్డు పరీక్షలను ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల పట్ల భయాన్ని ఒత్తిడిని అధిగమించేలా విద్యార్థుల్లో మానసిక స్థైర్యం నింపాలన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో ముఖ్యమని, పరీక్షలకు సంబంధించి ఎవరైనా తప్పుడు సమాచారాన్ని, పుకార్లను వ్యాప్తి చేస్తే సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలకు సంబంధించి ఎవరికైనా ఎలాంటి సందేహాలున్నా ఎస్ఎస్‌సి కంట్రోల్ రూమ్ నంబరు 90599 87730 ను సంప్రదించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమాచారం విద్యార్థులకు వివరంగా తెలియజేయాలన్నారు. విద్యార్థులకు తమ వెంట పరీక్ష కేంద్రంలోనికి పెన్నులు, పెన్సిల్, పరీక్ష ప్యాడు లను అనుమతిస్తారని, తెలిపారు. సెల్ ఫోన్ సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. అన్ని పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటల లోపు పరీక్ష కేంద్రాలలోనికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, పద్మ, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం టెలి కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపర్డెంట్లు, విద్యాశాఖ అధికారులతో ఎస్ఎస్ సి పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు, నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న పలు పాఠశాలలు, కేజీబివిలకు చెందిన విద్యార్థులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొని ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలన్నారు. పరీక్షలపై ఎటువంటి భయాన్ని పెట్టుకోకుండా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు సరైన నిద్ర, ఆహారం తప్పనిసరి పాటించాలన్నారు. శ్రద్ధ వహిస్తూ, దిగ్విజయంగా పరీక్షలు రాయాలని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

---

# గాలివాన బీభత్సం



**ముథోల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

నిన్నమొన్నటి దాక ఎండలు ఎడతెరిపి లేకుండా దంచి కొట్టాయి. గురువారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఈదురు గాలులకు చెట్లు కూలిపోయాయి. ఉరుములుతో కూడిన వర్షం వల్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పోసిన మొక్కజొన్న, వరి రాశులు తడిసిపోయాయి. ధాన్యం రాశుల్లోకి వర్షం నీరు చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట నష్టపోయిన తమని ప్రభుత్వం ఆదుకోవాని కోరుతున్నారు. ముథోల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు మెరుపులతో పాటు వర్షం కురిసింది. గురువారం రాత్రి 9:00 కురిసిన వర్షానికి రైతులు ఆందోళన కలిగించింది. మక్క కోత దశకు చేరుకోవడంతో గాలి వర్షానికి నేలకొరిగింది. కల్లాల్లోకి వర్షపు నీరు చేరి తడిసి ముద్దయ్యాయి. కురిసిన వర్షానికి ఆర్ అండ్‌బి రోడ్లపై చెట్లు వీరిగి నేలకొరిగాయి. దీంతో అక్కడ వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. మండలంలో ముథోల్, ఆష్ట, బ్రహ్మంగావ్, గన్నరం, బోరేగావ్ విట్టోలి పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులకు మామిడి, చింత కాయలు రాలిపోయాయి. ఉరుములు మెరుపులతో వర్షం కురవడంతో పంట చేలలో ఉన్న రైతులు పిడుగులు పడే అవకాశం ఉండడంతో ఇంటికి వచ్చారు.



---

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



**దస్తూరాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు 25 శాతం సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. నర్సరీల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను పెంచి రక్షించాలని సూచించారు. నర్సరీల నిర్వాహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. అంతకుముందు మండలంలోని రేవోజిపేట, బుట్టాపూర్ గ్రామాల్లో పర్యటించిన ఆయన గ్రామ పంచాయతీల రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరిశీలన అనంతరం గ్రామాల్లో నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్‌రెడ్డి ఉన్నారు.

---

## వరి బదులుగా ఇతర

# పంటలు సాగు చేయాలి

**దండేపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

రైతులు వరికి బదులు ఇతర పంటలు సాగు చేసుకోవాలని, దీనివల్ల భూ సాంద్రత పెరిగి ఉత్పత్తులు పెరుగుతాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. దండేపల్లి మండలంలోని నాగసముద్రం, మాకులపేట గ్రామాలను కలెక్టర్ గురువారం సందర్శించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంటమార్పిడి చేయాలని సూచించారు. నీటిపారుదల వసతులు, గిట్టుబాటు ధరల గురించి ఆరా తీశారు. కడెం ప్రాజెక్టుకు కెనాల్ చివరి ఆయకట్టుదారులకు నీరందక పంటపొలాలు ఎండిపోతున్నాయని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. చివరి తడి వరకు సక్రమంగా కెనాలు నీరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు కూడా నీటిని సద్వినియోగపరచుకోవాలని కోరారు. నీటి వసతి లేని ప్రాంతాల రైతులు నీరు ఎక్కువగా అవసరం అయ్యే పంటల బదులు తక్కువ నీరు అవసరం పడే పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట మండలానికి చెందిన అధికారులు, డిప్యూటీ తహసీల్దార్ విజయ, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కన్య, ఆర్ఐ భూమన్న పాల్గొన్నారు.



---

## ఓటరు జాబితా

# రూపకల్పనకు సహకరించాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పకడ్బందీ ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వ ర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ 19.03.2025 వరకు ఆన్‌లైన్‌లో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజక వర్గాల్లో 6,7,8 ఫారం 5,481 దరఖాస్తులు వచ్చాయన్నారు. 4,559 దరఖాస్తులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. వివరాలు సరిగ్గా లేని 369 తిరస్కరించినట్లు తెలిపా రు. 553 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. రాజకీయ పార్టీలు స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో సలహాలు, సూచనలు అందించాలన్నారు. సమావేశంలో అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

---

# బెజ్జూర్ కళాశాలలో విద్యార్థుల ఆందోళన

- రెండు పరీక్షలు.. ఒకటే జవాబు పత్రం
-అధికారుల నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం

**బెజ్జూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో స్థానిక కేజీబీవి ఒకేషనల్ విద్యార్థినిలు ఆందోళన చేశారు. బుధవారం మొదటి సంవత్సరం, గురువారం రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థినీలకు నిర్వహించిన బయోలాజికల్ సైన్స్, జువాలజీ వార్షిక పరీక్షలో రెండు వేరు వేరు సమాధాన పత్రాలు ఇవ్వవలసి ఉండగా పరీక్షల నిర్వహణ అధికారులు ఇవ్వకపోవడంతో ఒకే జవాబు బుక్ లేట్‌లో రెండు సబ్జెక్టులకు సంబంధించిన జవాబులు రాయడం జరిగిందని, దీంతో ఒక పేపర్‌కు సంబంధించిన జవాబు పత్రాన్ని పరిగణలోకి తీసుకున్నట్లయితే ఫెయిల్ అయ్యా అవకాశం ఉంటుందని దీంతో ఒక సంవత్సరం నష్టం జరుగుతుందని విద్యార్థినిలు ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణ అధికారుల నిర్లక్ష్యం వల్ల తమకు నష్టం జరిగే అవకాశం ఉందని తమకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు తమకు రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరారు. దీంతో కళాశాల పరీక్షల సూపరిండెంట్ డివో ఇంజులేటర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చారు అంతేకాకుండా డిఐఓ ఈ విషయాన్ని రాష్ట్ర ఇంటర్మీడియట్ అధికారులకు రాత పూర్వకంగా తెలియజేయడం జరిగిందని విద్యార్థినిలకు నష్టం జరగకుండా చూస్తామని సంబంధిత లేఖను విద్యార్థినీలకు అందజేశారు. కేజీబీవీ ప్రత్యేక అధికారిని అరుణ కళాశాలకు చేరుకొని పరీక్షల నిర్వహణ అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ కళాశాల విద్యార్థినిలకు నష్టం జరిగే అవకాశం ఉందని ఫలితాల అనంతరం విద్యార్థినీలు నష్టపోతే ఆందోళన చేపడుతామని, విద్యార్థులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**పీపుల్స్ ఎమ్మెల్యే.. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల కోసం ప్రతి క్షణం పరితపించే నాయకుడు..మూడు పదుల వయస్సులోనే చట్ట సభకు ఎన్నికై పేదల బతుకోల్లో వెలుగు చూడాలనే తపన, అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కిరణాలు ప్రసరింపజేయాలానే లక్ష్యం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోనేందుకు నేనున్నానే భరోసా ఇస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేస్తు నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకొంటున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను పీపుల్స్ ఎమ్మెల్యేగా ప్రజలు కొనియాడుతున్నారు.** ఆదివాసీ ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వెడ్మ బొజ్జు పటేల్ మొదటి అవకాశంలోనే ఎన్నికై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించారు. ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటి నుంచి ప్రజలతో మమేకమై అభివృద్ధికి బాటలో వేసే పనిలో పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ అభివృద్ధి పనుల్లో వేగం పెంచారు. పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు కార్యక్రమంతో ఉదయం గ్రామాల్లో, మండల కేంద్రాల్లో వీధి వీధి తిరుగుతూ సమస్యలు తెలుసుకొంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు అమలులో ఆయన ముందు వరుసలో ఉన్నారు.

- ప్రజలతో మమేకమై ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
- పేద బడుగు బలహీన బతుకుల్లో తొంగి చూసి ఆకునే తత్వం..
- ఆపదలో ఉన్నవారిని ఆదుకునే 'హస్తం'
- పేదల బతుకుల్లో వెలుగులు నింపడమే లక్ష్యం
- పార్టీ క్యాడర్‌ను కంటికి రెప్పల్లా కాపాడుకొనే నాయకుడు
- మార్కెట్ కమిటీ పాలక వర్గాల నియామకాల్లో అర్హులకు పెద్దపీట
- సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గ అభివృద్ధికి కొత్త పుంతలు
- నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో వెడ్మ ఫౌండేషన్ స్థాపన







# పీపుల్స్ ఎమ్మెల్యే
# వెడ్మ బొజ్జు పటేల్

పీపుల్స్ ఎమ్మెల్యే.. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల కోసం ప్రతి క్షణం పరితపించే నాయకుడు..మూడు పదుల వయస్సులోనే చట్ట సభకు ఎన్నికై పేదల బతుకోల్లో వెలుగు చూడాలనే తపన, అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కిరణాలు ప్రసరింపజేయాలానే లక్ష్యం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోనేందుకు నేనున్నానే భరోసా ఇస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేస్తు నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకొంటున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను పీపుల్స్ ఎమ్మెల్యేగా ప్రజలు కొనియాడుతున్నారు. ఆదివాసీ ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వెడ్మ బొజ్జు పటేల్ మొదటి అవకాశంలోనే ఎన్నికై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించారు. ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటి నుంచి ప్రజలతో మమేకమై అభివృద్ధికి బాటలో వేసే పనిలో పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ అభివృద్ధి పనుల్లో వేగం పెంచారు. పూట పొద్దు పొడుపు బొజ్జన్న అడుగు కార్యక్రమంతో ఉదయం పూట గ్రామాల్లో, మండల కేంద్రాల్లో వీధి వీధి తిరుగుతూ సమస్యలు తెలుసుకొంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు అమలులో అయన ముందు వరుసలో ఉన్నారు. సాధారణ వ్యక్తి లాగా ప్రజలతో మమేకం కావడం, చిన్న చిన్న హెూటళ్ళలో టి తాగడం అక్కడికి వచ్చే ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడడం, రోడ్డు పక్కన కంకులు అమ్మే వారితో మాట్లాడం, వారి సమస్యలు తెలుసుకొవడం లాంటి పనులు చేస్తు అయన నియోజకవర్గ ప్రజల్లో చేరుగని ముద్ర వేశారు. గ్రామీణ ప్రజలు ఆయనతో కలిసి సమస్యలు చెప్పుకోవడంలో పోటీ పడడం అయన సాదారణ వ్యక్తిత్వానికి నిదర్శనం. పేదల పక్షపాతి అయినా వెడ్మ బొజ్జు పటేల్ పేదలను ఆదుకోనేందుకు ప్రత్యేక దృష్టి సారించడం ఆయన ఇమేజ్ ను మరింత పెంచాయి. విద్య, వైద్యం లాంటి సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టిన తన స్వంత డబ్బులతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. పేద ప్రజలకు మరింత సేవ కార్యక్రమాలు అందించేందుకు వెడ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసి నియోజకవర్గంలో పార్టీని పటిష్ట పర్చారు. కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని కంటికి రెప్పల్లా కాపాడుకొనే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియమాకాల్లో పైర వీలకు తిలోదకాలు ఇచ్చి పార్టీలోని సీనియర్ నాయకులకు అవకాశం ఇచ్చి అసమ్మతి లేకుండా తనదైన ముద్ర వేసుకొన్నారు. ప్రజలతో మమేకమై అభివృ ద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలోనే ప్రజా నాయకుడిగా అభినందనలు అందుకొంటున్నారు.












## యువతకు ఉపాధి కల్పనే
# లక్ష్యంగా జాబ్‌మేళా

**ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి - శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సౌజన్యంతో జాబ్ మేళా**

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సౌజన్యంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యువతులకు స్థానిక రోజ్ గార్డెన్‌లో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. దాని కోసమే నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా హైదరా బాద్‌లోని ప్రముఖ కంపెనీలో ఉత్పత్తి కేంద్రాల వద్ద ప్యాకింగ్ సెక్షన్‌లో యువతులు పని చేయాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గం నుంచి రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహణకు యువతులు పెద్దఎత్తున తరలిరావడం సంతో షంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్‌కేఎస్ఎస్ ఫీల్డ్ మేనేజర్ కృష్ణ, శివలు మాట్లాడుతూ యువతులకు 19 వేల వేతనం చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ ఉంటుంద న్నారు. అవకాశాలు ఎప్పుడురావని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కృషితో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంటనే ఉద్యోగంలో చేరిన వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం యువతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు సాయినాథ్, సింగిల్ విండో చైర్మన్ అలీబీన్ అహ్మద్, నాయకులు రవీందర్, సౌందర్య, పోచయ్య, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిథనాల్ తయారీ
# ట్రయల్ రన్ విజయవంతం



**జైపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
జైపూర్ మండలంలోని ఎన్టిపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్‌డైయాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సింగరేణి సిఎండి బలరాం హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాలు ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## క్వార్టర్ల కేటాయింపు కోసం కౌన్సెలింగ్

**మందమర్రి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
మందమర్రి ఏరియాలోని కార్మికులకు కేటాయింపు క్వార్టర్ల కోసం ఏరియాలోని సి ఈ ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. 93 క్వార్టర్లకు నోటిఫికేషన్ వేయగా 54 మంది కౌన్సిలింగ్‌లో పాల్గొన్నారు. మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలో పని చేసే 21 మంది క్వార్టర్లు కేటాయించారు.



# ఎస్సీ, బీసీ బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ నాయకులు ర్యాలీ





**దండేపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్‌తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం దండేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇద్దరి ప్రాణాలు కాపాడిన బాసర పోలీసులు



**ముథోల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసర గోదావరినది వద్ద గురువారం ఆత్మహత్యకు యత్నించిన వేర్వేరు కుటుంబాలకు చెందిన ఇద్దరి ప్రాణాలు కాపాడిన పోలీసులను పలువురు అభినందించారు. నిజామాబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన తిరుమనపల్లి సంపత్ గోదావరిలో దూకేందుకు యత్నిస్తుండగా విధి నిర్వహణలో అటుగా వెళ్తున్న పోలీసులు గమనించి అతన్ని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లికి చెందిన కొమ్ము సుమలత గోదావరిలో దూకేందుకు ప్రయత్నిస్తుండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళను పోలీస్ స్టేషన్కు తరలించడంతో ఎస్సై గణేశ్ ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇదిలా ఉండగా గత వారం రోజుల నుంచి ప్రతీ రోజు బాసర గోదావరి వద్ద ఎవరో ఒకరు ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్నారు. దీంతో బాసర పోలీసులు గోదావరి బ్రిడ్జిపై పటిష్ట నిఘాను ఏర్పాటు చేసి పహారా కాస్తున్నారు.

## నిర్భయంగా మిషన్ భగీరథ
# నీటిని తాగవచ్చు

**- మిషన్ భగీరథ నీటితో హానిలేదు**

**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీరు ప్రతి గ్రామానికి అందుబాటులో ఉందని, ఆదిలా బాద్ జిల్లా ప్రజలు ఈ నీటిని సురక్షితంగా తాగవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తమ గ్రామాల్లో నీటి సమస్య ఉందని ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు గురువారం ఆయన స్పందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ రూరల్, నార్నూర్ మండలాల్లోని ఖండాల, గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ, లంబాడితండా, కొలాంగుడ గ్రామాలను అధికారులు నీటి సమస్యపై సందర్శించనున్నట్టు చెప్పారు. సుంగాపూర్ గోండు గూడ గ్రామంలో సుమారు 70 కుటుంబాలు, కొలంగూడ గ్రామంలో సుమారు 48 కుటుంబాలు, లంబాడి తండా గ్రామంలో సుమారు 112 కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. ఈ గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తుందని, కానీ గ్రామస్తులు వాటిని తాగడానికి నిరాకరించడంతో ఎక్కడో దూరంలో ఉన్న చేతి పంపు, బావుల నుండి నీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. గ్రామస్తులు మిషన్ భగీరథ నీరు తాగడం వల్ల ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని తెలిపారు. వదంతులను నమ్మవద్దని మిషన్ భగీరథ నీరు సురక్షితమైందన్నారు. ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా భగీరథ నీటిని తాగవచ్చని దీంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని ఆయన సూచించారు. అదే విధంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండ డం వల్ల బావులు, చేతి పంపులలో నీరు ఇంకిపోతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తామని అన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశానికి హాజరయ్యారు. ముందుగా వైద్య సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మరి కొద్ది రోజుల్లో ఎక్రే యంత్రం అందుబాటులో వస్తుందని తెలిపారు. అనంతరం ఆసుపత్రిని తనిఖీ చేశారు. మందులను పరిశీలించారు. తదనంతరం రోగులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు తగిన మోతాదులో నిరు త్రాగుతూ ఉండాలని అన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వంశీ, మున్సిపల్ కమిషనర్ కృష్ణ,తహసిల్దార్ సుజాత రెడ్డీ, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

**జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పదవ తరగతి పరీక్షలు రాయాలని మంచిర్యాల జిల్లా జడ్పీ సీఈవో గణపతి అన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న దశలో విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్నింపడా నికి జన్నారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో బుధవారం రాత్రి బస చేసి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. విద్యార్థులకు పై చదువులు చదవటానికి పదవ తరగతి అనేది తొలి మెట్టు అన్నారు. భయపడకుండా పదవ తరగతి పరీక్షలు రాసి మొదటి స్థానంలో ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు కార్యక్రమంలో డిబిసిడిఓ పురుషోత్తం, ఉపాధ్యాయులు జనార్ధన్, రిసోర్స్ పర్సన్ అశోక్ పంచాయతీ కార్యదర్శి రాహుల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి శాఖాపరమైన నిర్ణయాలు

### మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

**చెన్నూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని శాఖా పరమైన నిర్ణయాలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకునిపై అధికారుల ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూలు చేయడంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటివరకు పట్టణంలో మొండి బకాయిలు చాలా ఉన్నాయని ముఖ్యంగా వాటిపై దృష్టి సారించి సిబ్బంది సహాయంతో పన్నులు వసూళ్లకు వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. నీటిని వృధా చేస్తే రాబోయే కాలంలో భూగర్భ జలాలు ఎండిపోయి పట్టణంలో నీటి కొరత ఏర్పడే పరిస్థితి ఎదుర వుతుందని గ్రహించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరు గుతుందని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### మంచిర్యాల డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చ ర్యలు తీసుకుంటున్నట్లు మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నా రు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు వంద మరి సర్కిల్ పరిధిలోని ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లైటింగ్ వ్యవస్థ ఏర్పాట్లను పరిశీలించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మాట్లాడినట్లు వివరాలను వెల్లడించారు. డిసిపి వెంట బె ల్లంపల్లి ఎసిపి రవికుమార్, మందమర్రి, రామకృష్ణాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రాజశేఖర్‌లు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# యూట్యూబ్‌లో చూసి లాకర్ తెరిచి దొంగతనం

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

దొంగలు రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నారు. టెక్నాలజీని ఉపయోగించి చోరీలకు పాల్పడుతున్నారు. మూడు రోజుల క్రితం ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్‌లో గల నేషనల్ మార్ట్ కటింగ్ గ్రైండర్‌తో ఓ దొంగ లాకర్‌ను పగల గొట్టి చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. తాజాగా ఆదిలాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీలో ఓ మహిళ యూట్యూబ్‌లో చూసి గోద్రేజ్ లాకర్‌ను ఓపెన్ చేసి అందులో ఉన్న బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది. టూటౌన్ పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన జాబు తిరుపతి ఈనెల 17న తన ఇంట్లో ఉన్న గోద్రేజ్ లాకర్‌లో భద్రపర్చిన ఆభరణాలు తెరిచి చూశాడు. అందులో ఉన్న రెండు తులాల బ్రాస్లెట్, తులం న్నర చొప్పున ఉన్న రెండు చైన్లు కనిపించకపోవడంతో టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు. తిరుపతి ఇంట్లో పనిచేస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన కోట మమతను విచారించగా చోరీకి పాల్పడినట్లు ఒప్పుకుంది. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ ఇర్ఫాన్ పాషా వెల్డింగ్ పనిచేస్తున్నాడు. వీరిద్దరికి హైదరాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో పనిచేసినప్పుడు పరిచయం ఉంది. పనిచేస్తున్న ఇంట్లో చోరీకి పాల్పడాలని సూచించాడు. తాను పనిచేస్తున్న ఇంట్లో గోద్రేజ్ లాకర్‌కు డిజిటల్ కీ ఉందని చెప్పడంతో సయ్యద్ ఇర్ఫాన్ యూట్యూబ్‌లో చూసి పాస్వర్డ్ కొట్టమని చెప్పాడు. ప్రయత్నించగా లాకర్ ఓపెన్ కావడంతో అందులో ఉన్న బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది. ఇర్ఫాన్‌ను పిలిచి



రెండు తులాల చైన్ అప్పగించగా హైదరాబాద్‌లో విక్రయించాడు. గురువారం ఆదిలాబాద్ బస్టాండ్‌కు మరోసారి బంగారాన్ని తీసుకెళ్లి విక్రయించేందుకు వచ్చిన ఆయనను టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు తులాల బ్రాస్లెట్, 13 గ్రాముల చైన్, రూ.45వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను పట్టుకున్న ఆదిలాబాద్ టూటౌన్ సీఐ కరుణాకర్ రావు, ఎస్సై విష్ణుప్రకాష్, ఐడీ పార్టీ కానిస్టేబుల్ రమేశ్, బబితా, రుక్మారెడ్డిలను డీఎస్పీ అభినందించారు.

## కాసిపేట గనిపై అస్వస్థతకు గురైన కార్మికుడు

**కాసిపేట, మార్చి 20 (ప్రభాత సమాచారం)**



మందమర్రి ఏరియాలోని కాసిపేట 1గనిపై గురువారం శశికాంత్ అనే రూఫ్ లేసర్ కార్మికుడు ప్రీ షిఫ్టు, మొదటి షిఫ్టు విధులు నిర్వహించి కళ్లు తిరిగి పడిపోయాడు. తోటి కార్మికుల కథనం ప్రకారం శశికాంత్ ఉదయం 5 గంటలకు ప్రీ షిఫ్టు విధులకు హాజరయ్యాడు. గనిలో తెగిపోయిన తాడును జాయింట్ చేసే పనిలో నిమగ్నంకాగా పని పూర్తికాక పోవడంతో అధికారుల ఒత్తిడి మేరకు మొదటి షిఫ్టు విధులు కూడా నిర్వర్తించాడు. మధ్యాహ్నం 2గంటలకు గనిపైకి రాగా కళ్లు తిరిగి పడిపోయాడు. తోటి కార్మికులు ముందుగా మందమర్రి డిస్పెన్సరీకి, అక్కడి నుంచి రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదనంగా షిఫ్టు నిర్వహించే కార్మికుడికి కనీసం టిఫిన్, పండ్లు, భోజనం ఏదైనా పంపించాల్సి ఉండగా అలా చేయకపోవడంతో ఈ సంఘటన జరిగినట్లు ఆరోపిస్తున్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను జిల్లాలోని ఎస్.సి. విద్యార్థినీ, విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి (స్ప్రింగ్ సీజన్ కొరకు) క్రింద ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఏదేని 4 సంవత్సరాల డిగ్రీ చదివిన / చివరి సంవత్సరం చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్.సి. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా తదితర దేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మే 19వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## సదరం శిబిరం సందర్శన

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన సదరం శిబిరాన్ని కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. సర్టిఫికెట్ల కోసం వచ్చిన దివ్యాంగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 మంది సర్టిఫికెట్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వారిని పరీక్షించిన వైద్యులు వైకల్యశాతాన్ని నిర్ధారిస్తారని తెలిపారు. యూడీఐడీ ద్వారా అర్హుల ఇంటికే నేరుగా సర్టిఫికెట్లు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రానున్న మూడు నెలల్లో సదరం క్యాంపులు నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు తెలి పారు. ఆయన వెంట రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఆర్డీవో రాథోడ్ రవీందర్, డీడబ్ల్యూవో మిల్కా, సూపరింటెండెంట్ అశోక్, ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ముగిసిన ఇంటర్ పరీక్షలు



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

ఇంటర్ పరీక్షలు ముగిశాయి. గురువారం చివరి పరీక్ష ముగియడంతో విద్యార్థులు పరస్పరం ఆటోగ్రాఫ్‌లు తీసుకున్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఆనందంతో తల్లిదండ్రులతో ఇంటిబాట పట్టారు. దీంతో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం రద్దీగా మారింది. ఈసారి పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సంబంధిత అధికారులు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా పరీక్షల్లో డిబార్ కాకపోవడం గమనార్హం.

**నేటి నుంచి వాల్యుయేషన్..**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి మొదటివిడత ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనాన్ని నిర్వహించనున్నారు. ఇందు కోసం డీఐఈవో జాదవ్ గణేశ్ ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటిరోజు తెలుగు, హిందీ, ఇంగ్లిష్, గణితం, పౌరశాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి మూల్యాంకనం చేపట్టనున్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల నుంచి జవాబు పత్రాలు స్పాట్ కేంద్రానికి చేరుకున్నాయి. ఎలాంటి ఘట నలు చోటుచేసుకోకుండా స్ట్రాంగ్ రూమ్ వద్ద పో లీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. మూ ల్యాంకనం విధులు నిర్వహించే లెక్చరర్లంతా స కాలంలో స్పాట్ కేంద్రానికి చేరుకోవాలని డీఐఈవో జాదవ్ గణేశ్ సూచించారు.

## ఎల్ఆర్ఎస్ రుసుం వసూలుపై ప్రత్యేక దృష్టి

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

లేఅవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్ఆర్ఎస్-2020 పథకంలో దరఖాస్తుదారుల నుంచి రుసుం వసూలుపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భుజంగ్ రావు, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్కుమార్ కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. రుసుం చెల్లింపు ప్రక్రియలో జాప్యం జరగకుండా పర్యవేక్షించాలన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాల అమలుకు కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో బేటీ పడావో- బేటీ బచావో కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## జాక్ చిత్రం నుంచి కిస్ సాంగ్ విడుదల

### బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్ధూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.








## బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

### సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు

బ్రిటన్ పార్లమెంటు–లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.



## వరుస సినిమాలలో దూసుకెళ్తుంది

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్–2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.






## రజనీ స్ఫూర్తితో.. సన్నివేశం

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ– సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' –ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు– చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు– చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు– తెలిపారు.

నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'ఛావా' సినిమాతో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. యేసుబాయి పాత్రలో రష్మిక నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఛావా సినిమా సూపర్ హిట్ కావడంతో రష్మిక మందన్న స్థాయి మరింతగా పెరిగింది. బాలీవుడ్‌లో మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్న 'సికిందర్' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. త్వరలో విడుదల కాబోతున్న ఆ సినిమాతో రష్మిక మరో విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్ వర్గాల వారు నమ్మకంగా ఉన్నారు. ఛావా సినిమాకు ముందు రష్మిక మందన్న వరుసగా యానిమల్, పుష్ప 2 సినిమాలతో భారీ విజయాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ మధ్య కాలంలో ఏ ఇండియన్ హీరోయిన్‌కి దక్కని భారీ విజయాలు, అత్యధిక వసూళ్లను రష్మిక నటించిన సినిమాలు దక్కించుకున్నాయి. అతి త్వరలోనే రష్మిక మందన్న సౌత్‌లో నటిస్తున్న 'కుబేర' సినిమాతోనూ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో ధనుష్‌కి జోడీగా నటించడం ద్వారా కోలీవుడ్, టాలీవుడ్‌లోనూ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇన్ని భారీ సినిమాలు చేస్తున్న రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ అనే లేడీ ఓరియంటెడ్ సినిమాను సైతం త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుంది. పాన్ ఇండియా రేంజ్‌లో ది గర్ల్ ఫ్రెండ్ సినిమా విడుదల కాబోతుంది. మొత్తానికి ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో భారీ విజయాలతో క్వీన్‌గా రష్మిక దూసుకు పోతుంది. ఈ ఏడాదిలో రష్మిక మందన్న నుంచి రాబోతున్న సినిమాలు ఆమె స్థాయిని మరింతగా పెంచుతాయని అభిమానులు అంటున్నారు. నార్త్, సౌత్ అనే తేడా లేకుండా అన్ని చోట్ల రష్మిక క్వీన్ ఆఫ్ ఇండియన్ సినిమా అనే గుర్తింపును సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈమె పారితోషికం సైతం బాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా ఉంది. అత్యధిక పారితోషికం తీసుకుంటున్న సౌత్ హీరోయిన్‌గా రష్మిక నిలిచింది.

# టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

**- నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం**

**- ఆదిలాబాద్ జిల్లాలో 10,106 మంది విద్యార్థులు**

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 9:30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. 9:35 నిమిషాల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని ఆదిలాబాద్ డీఈవో ప్రణీత తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయా పరీక్ష కేంద్రాల్లో సిబ్బంది హాల్ టికెట్ నెంబర్లను వేయించారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న పరీక్షలకు అధికారులు జిల్లాలో 52 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో మొత్తం 10,106 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అయితే ఈ పరీక్షలను పరి శీలించేందుకు మూడు ఫ్లయింగ్స్ కార్డ్ బృందాలను ఏర్పా టు చేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు తహసిల్దార్ ఎం పీడీవో, ఎంఈఓ స్థాయిలో ఆయా పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలన చేస్తారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెం టు అధికారులను నియమించారు. ఇది ఇలా ఉంటే పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు, తదితర పరికరాలు అనుమతించబడవని అధికారులు స్పష్టం చేశారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించనున్నారు. పరీక్షకు హాజరు కానున్న వారిలో రెగ్యులర్ వి ద్యార్థులు బాలురు-5058, బాలికలు-4993, మొత్తం 10051 మంది ఉండగా, ప్రైవేట్ విద్యార్థులు బాలురు-32, బాలికలు-23తో 55 ఉండగా మొత్తం 10,106 మంది విద్యార్థులు ఉన్నారు.

**భారీ బందోబస్తు..**

పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 14 కేంద్రాలలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రం వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్, ఏఎన్ఎం లను, సిబ్బందిని అందు బాటులో ఉంచుతున్నారు. అయితే విద్యార్థులకు పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ బస్సులను నడపేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులు నడు పనున్నారు



# 'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## 'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

**- నేటి నుంచి ఏప్రిల్ 2 వరకు..**

**- హాజరు కానున్న 6,421 మంది విద్యార్థులు**

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధమైంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జిల్లాలోని 36 కేంద్రాల్లో 6,421 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో బాలురు 2,894 మంది, బాలికలు 3,527 మంది ఉన్నారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షలు తొలిసారి సీసీ కెమెరాల నిఘాలో జరగనున్నాయి. పరీక్షల నిర్వహణ కోసం 36 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 36 డిపార్ట్మెంట్ అధికారులు, 36 మంది సీ సెంటర్ కస్టోడియన్లు, 432 మంది ఇన్విజిలేటర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నియమించారు. పోలీస్ స్టేషన్ దూరంగా ఉన్నట్లు గుర్తించిన మోడీ, మహాగావ్, గంగాపూర్ పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక కస్టోడియన్లను ఏర్పాటు చేశారు. ప్రతీ సెంటర్ వద్ద ఇద్దరు పోలీస్ సిబ్బంది, వైద్యసిబ్బంది అందుబాటులో ఉండనున్నారు.

**ఐదు నిమిషాల మినహాయింపు...**

కాగజ్ నగర్లో 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆసిఫాబాద్లో 5, కెరమెరి 3, సిర్పూర్(టి) 3, రెబ్బెన 3, జైనూర్ 2, వాంకిడి 2, కౌటాలలో 2, దహెగాం 2, బెజ్జూర్ 2, తిర్యాణి, పెంచికల్పేట్, చింతలమానేపల్లి మండలాల్లో ఒకటి చొప్పున సెంటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. నిర్ణీత సమయం కంటే ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్-ఎస్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసిఉంచాలని సూచించారు.



# విద్యార్థులూ 'టెన్'షన్ వద్దు

**- నేటి నుంచి పదో తరగతి పరీక్షలు**

**- జిల్లాలో 9,129 మంది విద్యార్థులు**

**- 5 నిమిషాలపాటు వెసులుబాటు**

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

విద్యార్థి జీవితంలో ప్రథమ మెట్టుగా భావించే పదో తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులతోపాటు జిల్లా అధికారులు కూడా ఈ సారి ఫలితాలపై ఆసక్తిగా ఉన్నారు. వరుసగా రెండేళ్లు ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో 47 సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షకు ఐదు నిమిషాల వెసులుబాటు కల్పించారు. ఈసారి గ్రేడింగ్‌కు బదులుగా మార్కులను కేటాయిస్తారు. విద్యార్థులకు ఇప్పటికే హాల్ టికెట్లను అందజేశారు. పోలీసులు, ఆరోగ్యశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో విద్యాశాఖ పరీక్షలకు ఏర్పాట్లు చేసింది.

**జిల్లాలో 9,129 మంది విద్యార్థులు..**

ఈసారి జిల్లాలో 9,129 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఇందులో బాలురు 4,444, బాలికలు 4,685 మంది ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 6,158 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, ఇందులో 2,765 బాలురు, 3,393 బాలి కలు ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి 2,971 మంది రాయనుండగా, 1,679 మంది బాలురు, 1,292 బాలికలు ఉన్నారు. నిర్మల్‌లో 22, బైంసాలో 19, ఖానాపూర్‌లో 06 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో సెంటర్కు ఒక ముఖ్య పర్యవేక్షణ అధికారి, డీవోను నియమించారు. ఏడు గురు కస్టోడియన్ ఆఫీసర్లు, 563 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

**ఐదు నిమిషాల వరకు అనుమతి..**

పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులు 5 నిమిషాల వరకు పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన అనుమతిస్తారు. కానీ విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగా చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థులకు ఇప్పటికే హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఇంకా పొందని వారు వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావచ్చని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు వెంటనే సంబంధిత విద్యాశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**- హాజరు కానున్న విద్యార్థులు 9,198**

**- జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలు**

**- సందేహాల నివృత్తికి హెల్ప్ లైన్ నంబర్లు**

**- 7032463114, 9440688034**

**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల భవిష్యత్తు తొలిమెట్టుగా భావించే పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. నేటి నుంచి వచ్చే నెల 4వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది పరీక్షల్లో 24పేజీలతో కూడిన జవాబు పత్రం ఇవ్వనున్నారు. పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. సౌకర్యాలపై సూచనలు చేశారు. గురువారం పాఠశాలల్లో విద్యార్థులకు హాలి టికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది నిబంధనల ప్రకారం ప్రశ్నపత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి తరలించాలని ఇదివరకే ఆదేశించారు. ప్రతీ కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెగ్యులర్ విద్యార్థులు 9,198 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. జీఏహెచ్ఎస్ 14 పాఠశాల నుంచి 382 మంది, బీసీడబ్ల్యూ ఆర్డీఐ 7 పాఠశాలల్లో 439 మంది, ఏడు ప్రభుత్వ పాఠశా లల నుంచి 208 మంది, 18 కేజీబీవీల్లో 642మంది, 101 స్థానిక సంస్థల పాఠశాలల నుంచి 2,815 మంది, 80 ప్రై వేటు పాఠశాలలకు చెందిన 3,346మంది పరీక్ష రాయను న్నారు. ఐదు టీఎస్ఎంఎస్ నుంచి 445 మంది, టీఎస్ఆ ర్ఎస్‌కు చెందిన 68మంది, 9టీఎస్ఓడబ్ల్యూ ఆర్ ఎస్‌కు చెందిన 672 మంది, రెండు ఎయిడెడ్ పాఠశాలల నుంచి 46మంది పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తంగా 4,730 మంది బాలురు, 4,468మంది బాలికలు, ఒక్కసారి పరీక్ష తప్పిన విద్యార్థులు 221 మంది ఉన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటు అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్‌ను 484మంది ఇన్విజిలేటర్లను, ఫ్లయింగ్‌స్క్వాడ్‌ను నియమించారు.

# వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

**బెజ్జూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలోని పోతపల్లి గ్రామంలో వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా మహిళ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను యాంత్రికరణ పథకంలో భాగంగా మహిళా రైతులకు ఎస్సీ , ఎస్టీలకు 50 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు ఆరు, పవర్ స్ప్రేయర్లు ఆరు, రోటోవేటర్లు మూడు, కల్టివేటర్లు నాలుగు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న మహిళ రైతులు దరఖాస్తు ఫారం తోపాటు భూసార పరీక్ష పత్రం, మహిళ పట్టేదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆర్‌సిబుక్, 2పాస్ ఫొటోలు అందజేయాలన్నారు.



# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**అదనపు కలెక్టర్ మోతీలాల్**

**ఘనంగా మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు**

**కాసిపేట, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

కుటుంబాన్ని తీర్చిదిద్దడంతోపాటు దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో జిల్లా వయోజన విద్య, సఖి లయన్సు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మండలాన్ని వందశాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందులో మహిళల పాత్ర అధికంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సఖి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బండ శాంకరి, డీఆర్పీలు సుమన్, అశోక్ రావు, అక్షర వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

■ 22, 23 తేదీల్లో ఇందిరా ఫెల్లోషిప్ క్యాంపు ■ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ



**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
మహిళా సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, జిల్లాలోని లింగాపూర్ మండలం చోరేపల్లి గ్రామంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఇందిరా ఫెల్లోషిప్ తెలంగాణ రాష్ట్ర బూత్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని శక్తి అభియాన్, ఇందిరా ఫెల్లో షిప్ ఆదిలాబాద్ లోక్‌సభ కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క హాజరవుతారన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జ్ఞాపకార్థం, రాజకీయాలు, పాలనలతో సహా ప్రతి రంగంలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఇందిరా ఫెల్లోషిప్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిని రాహుల్ గాంధీ అక్టోబరు 14, 2023న తొలిసారిగా ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమం లక్ష్యం మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావడం, ప్రతి రంగంలోనూ తమదైన ముద్ర వేయడానికి వీలుగా నాయకత్వ లక్షణాల కోసం శిక్షణ ఇవ్వడమని తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళలందరు ఇందిరా ఫెల్లో షిప్‌లో చేరాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు రాజకీయాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు కళావతి, యశోద, ప్రతిభ, విజయ, రాజేశ్వరి, పద్మ, శంకరమ్మ, రేణుక, సుధాకర్, భీంరావు, శ్యాం, తిరుపతి, గంగారాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## రూ.21 లక్షలు పలికిన ఇందిరా ప్రియదర్శిని స్టేడియం స్విమ్మింగ్‌పూల్

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గల స్విమ్మింగ్‌పూల్ రికార్డుస్థాయి ధర పలికింది. గురువారం ఖరారు చేసిన టెండర్లలో ఆదిలాబాద్ పట్టణం దుర్గానగర్కు చెందిన జబాడే రాష్ట్రపాల్ అత్యధికంగా రూ.21 లక్షలు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. 2025-26 సంవత్సరానికి గానూ స్విమ్మింగ్‌పూల్ నిర్వహణకు ఈ నెల 15 వరకు మున్సిపల్ అధికారులు టెండర్లు ఆహ్వానించారు. ఆఫ్లైన్‌లో =ఆరుగురు కాంట్రాక్టర్లు టెండర్లను దాఖలు చేయగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సీవీఎన్. రాజు ఆధ్వర్యంలో రూ.10,89,500 ప్రారంభ ధరతో టెండర్లు ఆహ్వానించగా రాష్ట్రపాల్ అనే కాంట్రాక్టర్ అత్యధికంగా రూ.21లక్షలు కోట్ చేశారు. రెండోస్థానంలో ప్రశాంత్ అనే కాంట్రాక్టర్ రూ.16.20 లక్షలు బిడ్ చేశారు. అత్యధిక ధరకు కోట్ చేసిన వ్యక్తికి స్విమ్మింగ్‌పూల్‌ను అప్పగిస్తూ టెండర్ ఖరారు చేశారు. నివేదికను కలెక్టర్ రాజర్షిషాకు పంపించి త్వరలోనే నూతన కాంట్రాక్టర్‌కు స్విమ్మింగ్‌పూల్ నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నట్లుగా మున్సిపల్ ఇంజినీర్ రాజు తెలిపారు. కార్యక్రమంలో స్టేడియం సూపరింటెండెంట్ రఫీ, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలి

■ టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
■ భయం వీడి ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని, ఏప్రిల్ 2 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయని, పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. 9.35 కు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోను అనుమతి లేదని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయడం జరిగిందని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురకూడదని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా సమయాలలో సకాలంలో బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్, అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు.

## బీసీ వెల్ఫేర్ లైజన్ అధికారిగా మధుకుమార్



**బెల్లంపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియా వెల్ఫేర్ లైజన్ అధికారిగా ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ మధుకుమార్ నియామకమయ్యారు. ఏరియా హాస్పిటల్‌లోని ఆయన చాంబర్‌లో మధు కుమార్‌కు బీసీ సంఘం నాయకులు గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఏరియా ఆస్పత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రయోజనంలేని బడ్జెట్



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో జిల్లాకు ఎలాంటి ప్రయోజనం లేదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చనాక-కొరాట బ్యారేజ్‌కు నిధులు కేటాయించలేదని బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేశామని, కానీ ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడక పోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ ఎమ్మెల్యే అక్రమ భూములపై ఉద్యమిస్తుంటే ఆ యనేమో సీఎంకు దగ్గర కావాలని చూస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇండ్లు ఇస్తామని చెప్పిన సీఎం బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో కేటాయించిన నిధులు నిరూపిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. జిల్లా అభివృద్ధి బీఆర్‌ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు.

---

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

■ పదవ తరగతి విద్యార్థులు టెన్షన్ వద్దు ప్రశాంతంగా పరీక్షలు రాయండి





**కడెం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు విద్యార్థులను ప్రోత్సహించేందుకు గాను పరీక్షల ప్యాడ్‌లను అందజేశారు. నర్సాపూర్ (జి) ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన యువకులు ఎండీ నోమాన్, జమిల్షా, ఎండీ జాబీర్‌లు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్స్ ను అందించారు. రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు, పుట్టి , పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, గంగారం, అజారుద్దీన్, అప్సానా నేహాల్, సపోరా ఫాతిమా, సాజిత్, మొహిద్దిన్ ,నిస్సార్ ఫాతిమా, సయ్యద్ సర్వరాజ్, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ మగ్బుల్, రైస్ ఖాన్, జిషన్ , హనీఫ్ తదితరులు ఉన్నారు. కడెం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులకు కడెంకు చెందిన రాఘవేంద్ర పాఠశాల వారి రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్, ఇతర పరీక్షల సామగ్రిని ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎర్ర సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ట్రస్ట్ సిబ్బంది, రాఘవేంద్ర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ...

**బెజ్జూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్సై ప్రవీణ్ కుమార్ పరీక్ష ప్యాడ్లు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల సందీప్, సతీష్‌ల సహకారంతో విద్యార్థినిలకు పరీక్షల సామగ్రి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి అరుణ, ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసులు ఉన్నారు.



# సమస్త జీవుల మనుగడ అడవులతోనే



డాక్టర్. పి.ఎస్. చారి

భూమిపై జీవన చక్రాన్ని సమతుల్యం చేయడానికి అడవుల విలువలు, ప్రాముఖ్యత సహకారం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) 1971 నుంచి అంతర్జాతీయ అటవీ దినోత్సవం అడవుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి జరుపుకుంటారు. భూమి భౌగోళిక ప్రాంతంలో 4.06 బిలియన్ హెక్టార్లు (31శాతం) అడవులు ఉన్నాయి. మార్చి 21న జరుపుకునే 2025 అంతర్జాతీయ అటవీ దినోత్సవం నినాదం 'అడవులు–ఆహారం'. ఇది ప్రపంచ ఆహార భద్రత, పోషకాహారం, జీవనోపాధిలో అడవులు పోషించే కీలక పాత్రను సూచిస్తుంది. ప్రతి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నాడు, చెట్ల పెంపకం ప్రచారాల వంటి అడవులు, చెట్లతో కూడిన కార్యకలాపాలను నిర్వహించడానికి స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ ప్రయత్నాలను చేపట్టడానికి దేశాలు ప్రోత్సహించబడతాయి.



## నేడు అంతర్జాతీయ అటవీ దినోత్సవం

**అడవుల వల్ల 28శాతం ఆక్సిజన్ ఉత్పత్తి..**

అడవులు మనకు ఆక్సిజన్, ఆశ్రయం, ఉద్యోగాలు, నీరు, పోషణ, ఇంధనాన్ని అందిస్తాయి. చాలా మంది ప్రజలు అడవులపై ఆధారపడి ఉన్నందున, సొంత భవిష్యత్తును కూడా నిర్ణయించవచ్చు. అడవులు భూమి ఆక్సిజన్‌లో దాదాపు 28శాతం ఉత్పత్తి చేస్తాయి. వర్షపాతాన్ని ప్రోత్సహించడం, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, భారీ గాలుల నుంచి గాలి అవరోధంగా పని చేయడం, తేమను అందించడం ఉష్ణోగ్రతను తగ్గించడం మొదలైన వాటి ద్వారా మన పర్యావరణాన్ని రక్షించడంలో అడవులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అడవులు లేకపోతే మనకు స్వచ్ఛమైన గాలి ఉండదు, తాగునీరు, జీవించడానికి అవసరమైన చాలా ఆహారం ఉండదు. అందుకే వాటికి ఋణపడి ఉంటాం.

**అటవీ నిర్మూలనతో ముప్పు..**

'ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ ఫారెస్ట్స్' (ఎస్ఓఎఫ్ఓ) అనేది యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ప్రధాన ప్రచురణ, 2022లో ప్రపంచం మొత్తం అటవీ ప్రాంతంలో 420 మిలియన్ హెక్టార్లను కోల్పోయిందని నివేదించింది. అటవీ నిర్మూలన కారణంగా గత 30 ఏళ్లలో (1990-2020 మధ్య) అటవీ నిర్మూలన రేటు క్షీణిస్తున్నప్పటికీ, 2015 -2020 మధ్య ప్రతి సంవత్సరం 10 మిలియన్ హెక్టార్లు అడవులు పోతున్నాయి. ఇది అడవులలో నివసించే 68 శాతం క్షీరద జాతులు, 75 శాతం పక్షి జాతులు 80 శాతం ఉభయ చర జాతులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. అటవీ నిర్మూలన నుంచి అటవీ జీవవైవిధ్యం ముప్పులో ఉంది. 1960 నుంచి నివేదించబడిన 30 శాతం కొత్త వ్యాధులకు అటవీ నిర్మూలన, భూ వినియోగ మార్పులే కారణమని నివేదిక పేర్కొంది.

**2050 నాటికి ఆహార డిమాండ్ 50 శాతం పెరుగుదల.**

ఆహారం కోసం ప్రపంచ డిమాండ్ 2050 మధ్య 50శాతం పెరుగుతుంది. భద్రత, ఆహార స్థిరత్వాన్ని పెంచడానికి మరిన్ని పంటలు అవసరం. అటవీ నిర్మూలనను నివారించడానికి అటవీ అనుకూల వ్యవసాయ విధానాలు దీనికి అవసరం. ప్రపంచంలోని 33శాతం కంటే ఎక్కువ అతిపెద్ద నగరాలకు అడవులు తాగునీటిని అందజేస్తున్నాయి. గ్రామీణ, పట్టణ ఆరోగ్యం అభివృద్ధికి అవసరమైన వనరుల నాణ్యత అటవీ నిర్వహణతో ముడిపడి ఉంది. ప్రపంచంలోని పునరుత్పాదక శక్తిలో 40 శాతం అడవులు అందజేస్తున్నాయి. అందువల్ల అడవుల క్షీణతను తగ్గించడానికి మొక్కల ఇంధనాన్ని మరింత స్థిరమైన పద్ధతిలో పొందడం అవసరం. మంచి అటవీ నిర్వహణ వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రకృతి వైపరీత్యాలకు, గ్లోబల్ వార్మింగ్‌ను ఎదుర్కోవడానికి ప్రపంచ చర్యల మద్దతు పొందడం అవసరం.

**అభివృద్ధి పేరుతో అటవీ నిర్మూలన..**

అటవీ నిర్మూలనకు ప్రత్యక్ష కారణాలు వ్యవసాయ విస్తరణ, కలప వెలికితీత, రోడ్డు నిర్మాణం, పట్టణీకరణ వంటి మౌలిక సదుపాయాల విస్తరణ. వాణిజ్య లేదా పారిశ్రామిక వ్యవసాయం, పెరిగిన జనాభా, మైనింగ్, అటవీ ప్రాంతాలను నరికివేయడం మొదలయినవి. వాతావరణంలో మార్పు కూడా అడవులను కోల్పోవడం, ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన అటవీ నిర్వహణ వంటి వాటికి ప్రధాన సహజ కారణాలలో ఒకటి. అటవీ నిర్మూలన కారణంగా వివిధ జంతు వృక్ష జాతుల నివాసాలను కోల్పోవడం, పర్యావరణ అసమతుల్యత, తీవ్రమైన వాతావరణ మార్పులు, నేల నాణ్యత తగ్గడం, నీటి చక్రం చెదిరిపోవడం జరుగుతాయి.

**అడవుల పెంపునకు 19 బిలియన్ డాలర్లు కేటాయింపు..**

2030 నాటికి హరిత పునరుద్ధరణను సాధించడానికి పర్యావరణ సంక్షోభాలను పరిష్కరించడానికి, క్షీణించిన భూములను పునరుద్ధరించడం, వ్యవసాయఅటవీ విస్తరణ, అడవులను స్థిరంగా ఉపయోగించడం ఆకుపచ్చ విలువ గొలుసులను నిర్మించడం, స్థిరమైన అటవీ సంరక్షణకు మద్దతివ్వడానికి 140కంటే ఎక్కువ దేశాలు ప్రతిజ్ఞ చేసిన ప్రకటన కీలకం. ఈ క్రమంలో, అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచంలో అడవుల పెంపకాన్ని సాధించడంలో సహాయపడడానికి అదనంగా 19 బిలియన్ డాలర్లు కేటాయించబడ్డాయి.

**అడవుల పెంపకానికి ఆర్థికంగా ప్రోత్సహించాలి..**

ఇందులో భాగంగా భారత జాతీయ అటవీ విధానం 1988, ప్రధాన లక్ష్యం పర్యావరణ స్థిరత్వం, పర్యావరణ సమతుల్యతతో సహా పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడం. ఇది అన్ని జీవ రూపాలు, మానవులు, జంతువులు, వృక్షాల జీవనోపాధికి కీలకం. మొత్తం భూభాగంలో మూడింట ఒకవంతు అటవీ విస్తీర్ణంలో ఉండాలి. భూమి, నేల కోత, క్షీణత నివారించడానికి పర్వత కొండ ప్రాంతాలలో మూడింట రెండు వంతుల విస్తీర్ణం అటవీ విస్తీర్ణంలో నిర్వహించబడుతుంది. ఈ విధానం అడవుల పెంపకం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వాలని సూచించింది. కలప, ఇంధనం పశుగ్రాసం అభివృద్ధి ముఖ్యంగా దేశంలోని అన్ని వెనుకబడిన అనుత్పాదక భూములలో గ్రామ ప్రాంతాల్లోని అనుత్పాదక భూభాగాన్ని పంటలు పండించే ప్రాంతాలుగా మార్చాలని, ఉద్యోగాలు చేస్తున్న ప్రజలకు నిధులు అందించడానికి ప్రభుత్వం ఆర్థికంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని చెబుతున్నది.

**ప్రభుత్వానికి సహకరించాలి..**

ఈ విధానం ప్రకారం ఏటవాలులు, అసమాన భూభాగాలు, సరస్సుల పరీవాహక ప్రాంతాలు, నదులు, రిజర్వాయర్లు, తేమతో కూడిన వర్షారణ్యాలు, ఇతర సున్నితమైన ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తిగా రక్షణ కల్పించాలి. అటువంటి ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేయాలి. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని మార్గదర్శకాలను అందించాలి. వ్యవసాయాన్ని మార్చే పద్ధతిని తగ్గించడాన్ని సామాజిక అటవీ, శక్తి తోటల ద్వారా భర్తీ చేయాలి. వనరుల పరిరక్షణ, రక్షణ, సమర్థవంతమైన వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు అటవీ విద్య, పరిశోధనలు నిర్వహించబడాలి. పథకం కింద చేపట్టిన వ్యూహాల ప్రభావవంతమైన పనితీరు కోసం సరైన చట్టాన్ని రూపొందించి, పాలసీని అమలు చేయాలి. అటవీ విధానం ఉద్దేశాలు/లక్ష్యాలు అటవీ వనరులు, గణనీయమైన పెట్టుబడి లేకుండానే సాధించబడాలి. ప్రత్యేక నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా అడవి మంటలకు దారితీసే కార్యకలాపాలను నియంత్రించడం. మేత నియంత్రించడం చేయాలి. 1988 అటవీ విధానాన్ని ప్రవేశ పెట్టడంతో, చెట్ల విస్తీర్ణం, అటవీ విస్తీర్ణం భౌగోళిక ప్రాంతంలో 20శాతం నుండి 25శాతానికి పెరిగింది. తద్వారా భారతదేశం తన పర్యావరణ స్థిరత్వాన్ని సాధించడంలో దాని జీవావరణ శాస్త్రాన్ని సమతుల్యం చేయడంలో ఈ విధానం మధ్యస్తంగా సహాయపడుతుంది. సహజ పర్యావరణ వ్యవస్థను నియంత్రించడానికి, నిర్వహించడానికి అడవులు చాలా అవసరం. ఇది జీవన వైవిధ్యాన్ని సంరక్షించడంలో సహాయపడుతుంది. ప్రపంచంలో ఎక్కడైనా అడవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు అడవులను రక్షించేందుకు ప్రజల సహకారం అవసరం.




## పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ

**నార్నూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

నార్నూర్, గాదిగూడ పోలీస్ స్టేషన్లను గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తొలిసారిగా సందర్శించారు. అనంతరం శాంతి భద్రతలపై సీఐ రహీం పాషాను ఆరా తీశారు. ఉమ్మడి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోథ్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలి. అదే విధంగా శనగల కొనుగోలులో ఎకరాకు 6.29 క్వింటాలు కాకుండా ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చేయాలని అన్నారు. అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోస పోకుండా రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ జడ్పిటిసి సంధ్యారాణి, పిఎసిఎస్ చైర్మన్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యలపై మహా ధర్నా



**బెజ్జూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని పోడు రైతుల సమస్యలపై శనివారం ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ జేఏసీ నాయకులు సీడాం సకారం తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా సాగు చేస్తున్న పోడు భూములపై అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ధర్నా విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థి అదృశ్యం

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గురువారం అదృశ్యమయ్యాడు. బేల మండలంలోని గణేశపూర్‌కు చెందిన మడావి రాకేష్ ఆదిలాబాద్ పట్టణంలోని గోపాలకృష్ణ విద్యామందిర్‌లో 5వ తరగతి చదువుతున్నాడు. వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్నాడు. ఇంటర్వెల్ సమయంలో విద్యార్థి కనిపించకుండా పోవడంతో ప్రిన్సిపాల్ మాధవ్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**నేరడిగొండ, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బొందిడి గ్రామంలో గురువారం అధికారులు బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థినికి అదే గ్రామానికి చెందిన యువకుడితో పెళ్లి చేయాలని పెద్దలు నిశ్చయించారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీ సూపర్వైజర్ మంజుల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్ సహకారంతో గ్రామానికి వెళ్లి వివాహాన్ని అడ్డుకున్నారు. గ్రామస్తులకు చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ యాక్ట్ గురించి వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీశ్, పీవోఐసీ స్వామి, సోషల్ వర్కర్ రవికాంత్, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**బోథ్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**



మండలంలోని కప్పర్లలో ఈ నెల 18న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామా నికి చెందిన జీపీ కార్మికుడు సలగంటి రాజలింగు (53) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 18న ఇంటివద్ద మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఎస్సై రాధిక పరిశీలించారు. మృతుని భార్య దేవత ఫి ర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం

**గుడిహత్నూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామం నుంచి తెలంగ్ రావుగూడ వెళ్లే రోడ్డు బ్రిడ్జి కుంగి, సిమెంట్ దిబ్బలు పడుతూ ప్రమాదకరంగా మారింది. ప్రతి రోజు తెలంగ్ రావుగూడ గ్రామస్తులు నిత్యావసరాల సరుకుల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడైన వాహనాలు వెళ్లేటప్పుడు ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ గురువారం హెచ్చరించారు.



## లాంగ్ వాలు ప్రాజెక్టును రద్దు చేయాలి

**బెల్లంపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియాలోని శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ గురువారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సీఎండి బలరాం నాయక్ ప్రభావిత గ్రామాల ప్రజలు, రైతులు వినతిపత్రం అందజేశారు. లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా ఎన్నో గ్రామాల రైతులకు ప్రజలకు ఇబ్బందిలకు ఎదురవుతాయని వినతిపత్రంలో పేర్కొన్నారు వేల మంది రైతులు వ్యవసాయాన్ని జీవనాధారంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు.





## రైతుల సంక్షేమమే లక్ష్యంగా
# మార్కెట్ కమిటీ పని చేయాలి

- కాంగ్రెస్ పార్టీతోనే రైతురాజ్యం సాధ్యమవుతుంది
- రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- అట్టహాసంగా ఖానాపూర్ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారం



**ఖానాపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా పథకం కింద 4 ఎకరాల వరకు భూమి గల రైతు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయనీ, త్వరలో మిగితా రైతులకు సైతం అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పెద్దపీట వేయాలని సూచించారు. రైతు లేనిదే దేశం లేదని, ఆ రైతన్నలను కాపాడాల్సిన మనందరి బాధ్యతని, సదా రైతుల సేవలో నిమగ్నమవ్వాలని పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. నూతన పాలక మండలి సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని అదే విధంగా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు,అధికారులు,జిల్లా ఆర్టీఐ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాలఅధ్యక్షులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.








# నేడు, రేపు ఉమ్మడి జిల్లాకు వర్షసూచన

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నేడు, రేపు రెండు రోజులపాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు వడగళ్లతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వారం రోజులుగా ఎండలు మండి పోతుండగా గురువారం జిల్లాలో కాస్తా మబ్బుపట్టి ఉంది. శుక్ర, శనివారాల్లో వర్షంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. పంట పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపర్లు చెట్ల కింద నిల్చోరాదన్నారు. కోసిన పంటలను ముందస్తుగా సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. మార్కెట్కు తరలించిన ధాన్యం తడవకుండా టార్పాలిన్‌తో కప్పి ఉంచాలన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న కూరగాయలు ముందస్తుగా కోసుకోవాలని, పురుగు మందుల పిచికారీ తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. ఇదిలా ఉండగా గురువారం ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములతో కుడిన వర్షం కురిసింది. దీంతో కోతకు వచ్చిన మొక్కజొన్న తడిసిముద్దయింది. మామిడి నేలరాలింది. కల్లాల్లో ఉన్న పసుపు వడగండ్లకు తడిసిపోయింది.

## బాసర ట్రిపుల్ ఐటీలో
# ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ విజయవంతం



**ముథోల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో యువ మనస్సుల జీవితాలను మార్చే లక్ష్యంతో గురువారం నిర్వహించిన ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ యూత్ ట్రాన్స్‌ఫర్మేషన్ మిషన్ కార్యక్రమం విజయవంతమైంది. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్, స్పీకర్ రంజిత్ దాసరి, మనస్తత్వవేత్త శ్రీనివాస్ అడ్డిగా, సుధాకర్ దిండి, శ్రీరాము ఉప్పపు, ప్రవీణ్ కాకతీయ శాండ్‌బాక్స్, రితేష్ పాటిల్ కెమిస్ట్, రాయపతి దాత, సామాజిక కార్యకర్తల ప్రసంగాలు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కేఎల్ఆర్ ఇండస్ట్రీస్ యజమాని కె. లక్ష్మీ రెడ్డి ఇగ్నైట్ అండ్ ఇన్‌స్పైర్ బృందానికి మద్దతు ఇస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమలను సందర్శించడానికి అవకాశాలను కల్పిస్తామని, శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లను కూడా అందిస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. గొప్ప వ్యక్తిగా ఎదగడానికి జట్టు కృషి, సేవ, మంచి వ్యక్తిగా సమాజ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ, ప్రొఫెసర్ మురళీదర్శన్, ఏవో రణధీర్ సాగి, అసోసియేట్ డీన్ అకాడమిక్స్ అండ్ ప్లానింగ్ డాక్టర్ చంద్రశేఖర రావు, అసోసియేట్ డీన్‌లు డాక్టర్ కె. మహేష్, డాక్టర్ విఠల్ పాల్గొన్నారు.

**నేటి నుంచి టెక్ ఫెస్ట్ 2025...**
బాసర ఆర్జీయూకేటీలో నేటి నుంచి మూడురోజుల పాటు టెక్నొస్ట్ 2025 'అంతఃప్రజ్ఞ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ తెలిపారు. గురువారం ఇందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఇంజనీరింగ్ విభాగాల నుండి విద్యార్థుల వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులు ప్రదర్శిస్తారన్నారు. మానవీయ శాస్త్రాలు, సామాజిక శాస్త్ర విభాగాల నుండి హ్యాకథాన్లు, కోడింగ్ పోటీలు రోబోటిక్స్ సవాళ్లు వంటి ఇతర కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీధరన్, ఏవో రణధీర్ సాగి, అసోసియేట్ డీన్స్ డాక్టర్ మహేశ్, డాక్టర్ విట్టల్, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ అజయ్, స్వప్నిల్, ప్రకాష్, రాములు పాల్గొన్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పేదల కోసమే సంక్షేమ పథకాలు



- పేదోడి సొంతింటి కళ ప్రజా ప్రభుత్వ హయంలోనే సాధ్యం
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
పేదల కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో 126 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి,పేదోడి కళ్ళలో ఆనందాన్ని నిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో పేదల న్యాయం జరగనుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్, మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ పసియుల్ల నాయకులు గుర్రం మోహన్ రెడ్డి ఏనుగు సుభాష్ రెడ్డి రాజశేఖర్, నందునాయక్ మాజీ ఎంపీపీ మత్స్య శంకరయ్య ఇసాక్ డి. కరుణాకర్, నందు నాయక్ అల్లం వెంకటరాజం, లకావత్ తిరుపతి, మామిడిపల్లి ఇందయ్య దుమల రమేష్, షాకీర్ ముజ్జు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.